


ప్రజల దరికి ప్రగతి ఫలాలు

అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం

మంచిర్యాల జిల్లాలో 10,529 నూతన పింఛన్లు మంజూరు

రాష్ట్ర మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి

2



www.aakshitha.com

People's voice

అక్షిత

జాతీయ దినపత్రిక

AKSHITHA NATIONAL DAILY

తెలంగాణ దిక్సూచి

బుధవారం | 18 | నవంబర్ | 2026 | పేజీలు: 08



పారిశ్రామిక ప్రగతికి రెక్కలు

ఏరోస్పేస్ హబ్‌గా తెలంగాణ

షాద్‌నగర్ పారిశ్రామిక అభివృద్ధికి మరో మైలురాయి

జేహెచ్ ఏరోస్పేస్ టూలింగ్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ప్రారంభం

కొత్తూరులో అత్యాధునిక ఏరోస్పేస్ టూలింగ్ కేంద్రం ఏర్పాటు అభినందనీయం

ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ

మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు చేతుల మీదుగా ప్రారంభం

షాద్ నగర్, అక్షిత ప్రతినిధి : షాద్‌నగర్ నియోజక వర్గంలోని కొత్తూరు మండలం తిగాపూర్ గ్రామంలో జేహెచ్ ఏరోస్పేస్ సంస్థ ఏర్పాటు చేసిన లిటూలింగ్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌ని ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా

..మిగతా 2లో

పేదింటికి పింఛన్ భరోసా

మునిపల్లి, రాయికోడ్ మండలాల్లో 1,213 మందికి నూతన పింఛన్ల మంజూరు పత్రాల పంపిణీ

మహిళా సాధికారత, గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యం

ప్రజలకు సేవ చేయడమే నా రాజకీయ ప్రస్థానం ప్రధాన ఆశయం

మంత్రి దామోదర్ రాజనర్సింహా

పింఛన్ల మంజూరుతో లబ్ధిదారుల కుటుంబాల్లో ఆనందం



సంగారెడ్డి, అక్షిత బ్యూరో: అర్హులైన ప్రతి ఒక్కరికీ చేయూత పింఛన్లు అందించి పేద కుటుంబాలకు సామాజిక భద్రత కల్పించడమే ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని రాష్ట్ర వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి దామోదర్ రాజ నర్సింహ అన్నారు. మంగళవారం అందోల్ నియోజకవర్గ పరిధిలోని మునిపల్లి మండల కేంద్రంలో ఎస్ఆర్ఆర్ గార్డెన్‌లో నిర్వహించిన నూతన చేయూత పింఛన్ల మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్‌తో కలిసి ఆయన ..మిగతా 2లో

ప్రతిష్టాత్మకంగా ఖేలో ఇండియా

నిర్వహిస్తున్న 8 వ ఖేలో ఇండియా యూత్ గేమ్స్‌ను విజయవంతం చేయాలి

రాష్ట్ర క్రీడలు, యువజన సర్వీసులు, పశుసంవర్ధక, మత్స్య శాఖ మంత్రి వాకిటి శ్రీహరి

తెలంగాణకు దక్కిన సువర్ణావకాశం

డిసెంబర్ 11 నుంచి 22 వరకు క్రీడా పోటీలు



మహబూబ్ నగర్,అక్షిత ప్రతినిధి: 8వ ఖేలో ఇండియా యూత్ గేమ్స్ క్రీడా పోటీలను తెలంగాణ రాష్ట్రంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నామని, ఈ క్రీడా వేడుకలను అందరి భాగస్వామ్యంతో విజయవంతం చేయాలని రాష్ట్ర క్రీడలు, యువజన సర్వీసులు, పశుసంవర్ధక, మత్స్య శాఖ మంత్రి వాకిటి శ్రీహరి అధికారులకు, ప్రజాప్రతినిధులకు పిలుపునిచ్చారు. డిసెంబర్ 11 నుంచి 22 వరకు నిర్వహించనున్న ఈ క్రీడా పోటీల్లో భాగంగా మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో కబడ్డీ పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో మంగళవారం మంత్రి వాకిటి శ్రీహరి మహబూబ్‌నగర్ ఇండోర్ స్టేడియాన్ని సందర్శించి క్రీడా పోటీల నిర్వహణకు చేపడుతున్న ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. స్టేడియంలో నిర్మిస్తున్న టాయిలెట్ బ్లాక్ పనులను ప్రత్యేకంగా పరిశీలించి, నిర్మాణ పనుల పురోగతిని అధికారులను అడిగి ..మిగతా 2లో

ప్రతిష్ఠాత్మకంగా ఖేలో ఇండియా

మొదటి పేజీ తరువాయి...

తెలుసుకున్నారు. క్రీడాకారులకు ఉపయోగపడేలా నాణ్యతా ప్రమాణాలతో పనులు పూర్తి చేయాలని, నిర్మాణ పనుల్లో ఎట్టి పరిస్థితుల్లోనూ నాణ్యత విషయంలో రాజీ పడవద్దని అధికారులకు సూచించారు. అనంతరం స్టేడియం ఆవరణలో ఏర్పాటు చేసిన ఖేలో ఇండియా 8వ ఎడిషన్ సెల్ఫీ పాయింట్‌ను ప్రారంభించారు.

తెలంగాణకు దక్కిన సువర్ణావకాశం

ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవ, పట్టుదలతో 8వ ఖేలో ఇండియా యూత్ గేమ్స్ నిర్వహించే సువర్ణావకాశం తెలంగాణకు దక్కిందన్నారు. 8వ ఎడిషన్ లోగో ఆవిష్కరణ కార్యక్రమం సైతం రాష్ట్రంలో నిర్వహించడం గర్వకారణమని పేర్కొన్నారు. దేశంలోని 29 రాష్ట్రాల నుంచి సుమారు 8 వేల మంది క్రీడాకారులు, 1,500 మంది కోచ్‌లు ఈ పోటీల్లో పాల్గొననున్నారని, దీంతో పాలమూరు ప్రాంతంలో క్రీడా పండుగ వాతావరణం నెలకొననుందని తెలిపారు.

క్రీడా మౌలిక సదుపాయాల అభివృద్ధికి భారీగా నిధులు

క్రీడా మౌలిక సదుపాయాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం రూ.23 కోట్ల ఆర్థిక సహాయం అందిస్తుండగా, రాష్ట్ర ప్రభుత్వం రూ.203.36 కోట్ల నిధులు వెచ్చించి స్టేడియాలు, క్రీడా మైదానాలను అంతర్జాతీయ ప్రమాణాలతో అభివృద్ధి చేస్తోందని మంత్రి వెల్లడించారు. ప్రస్తుతం చేపడుతున్న నిర్మాణాలు రాబోయే 20 ఏళ్ల పాటు భవిష్యత్ తరాలకు ఉపయోగపడేలా నాణ్యతతో ఉండాలని సూచించారు. క్రీడల నిర్వహణ లో ఎక్కడా నిర్లక్ష్యానికి తావులేకుండా పనులను వేగంగా, నాణ్యతతో పూర్తి చేయాలని, నిధుల కొరత లేదని అధికారులకు స్పష్టం చేశారు.

ప్రజాప్రతినిధుల భాగస్వామ్యంతో
క్రీడా వేడుకలను విజయవంతం చేయాలి

ఖేలో ఇండియా క్రీడా పోటీలను హైదరాబాద్‌కే పరిమితం చేయకుండా తొలిసారిగా ఐదు క్రీడాంశాలను వివిధ జిల్లాలకు కేటాయించడం విశేషమన్నారు. ఇందులో భాగంగా మహబూబ్‌నగర్‌కు కబడ్డీ పోటీలు కేటాయించడం జిల్లాకు గర్వకారణమని పేర్కొన్నారు. ఈ క్రీడా వేడుకను విజయవంతం చేసేందుకు ప్రజాప్రతినిధులందరినీ స్వయంగా ఆహ్వానిస్తున్నానని, అధికారులు, ప్రజాప్రతినిధులు, క్రీడాభిమానులు సమన్వయంతో పనిచేసి పోటీలను విజయవంతం చేయాలని మంత్రి పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ డి. జానకి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, జిల్లా రెవెన్యూ అధికారి ఏ. నిర్మల, మహబూబ్‌నగర్ మేయర్ జి. మమత, డిప్యూటీ మేయర్ ఎం. సురేందర్ రెడ్డి, ఒలింపిక్ సంఘం అధ్యక్షుడు ఎం.పి వెంకటేష్,కార్య దర్శి కురుమూర్తి గౌడ్, జిల్లా క్రీడల అధికారి శ్రీనివాస్, క్రీడా శాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

పేదింటికి పింఛన్ భరోసా

మొదటి పేజీ తరువాయి...

పాల్గొన్నారు. ఈ సందర్భంగా మునిపల్లి, రాయికోడ్ మండలాలకు చెందిన నూతన లబ్ధిదారులకు పింఛన్ల మంజూరు పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కుల, మత, రాజకీయ భేదాలు లేకుండా అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడమే తమ ప్రభుత్వ ఆశయమన్నారు. ప్రజల ఆరోగ్యం, నాణ్యమైన విద్య, కుటుంబాల ఆర్థిక భద్రతకు ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని తెలిపారు. వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు, ఒంటరి మహిళలు, గీత, చేనేత కార్మికులు తదితర అర్హులైన వర్గాలకు చేయూత పింఛన్లు అందిస్తున్నట్లు పేర్కొన్నారు. పింఛను కేవలం ఆర్థిక సహాయం మాత్రమే కాదని, పేదలకు ఆత్మవిశ్వాసం, భరోసా కల్పించే సామాజిక భద్రత అని వివరించారు. అందోల్ నియోజకవర్గంలోని 60 గ్రామాల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నామని మంత్రి తెలిపారు. మారుమూల ప్రాంతాలనే తేడా లేకుండా ప్రతి గ్రామానికి మెరుగైన రహదారి సౌకర్యాలు కల్పించడమే లక్ష్యమన్నారు. మునిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిరంతర వైద్య సేవలు అందించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. మునిపల్లితో పాటు కంకోల్, సింగీతం ఆరోగ్య కేంద్రాల్లో 24 గంటల అత్యవసర వైద్య సేవలు అందుబాటులో ఉండాలని, వైద్యులు, అంబులెన్సులు నిరంతరం సిద్ధంగా ఉంచాలని సూచించారు. గ్రామ పంచాయతీలు, మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయాలు, పురపాలక వార్డుల పరిధిలో దరఖాస్తులు స్వీకరించి, వివరాలను అంతర్జాలంలో నమోదు చేయనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పాండు, నియోజకవర్గ ప్రత్యేక అధికారి జగదీశ్, ఎస్సీ కార్పొరేషన్ కార్యనిర్వాహక సంచాలకుడు రామాచారి, అదనపు జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సూర్యారావు, జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షుడు అంజయ్య, ఆయా మండలాల తహసీల్దార్లు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, గ్రామ సర్పంచులు, మహిళా సర్పంచులు, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, నూతన పింఛన్ల లబ్ధిదారులు పాల్గొన్నారు.

పారిశ్రామిక ప్రగతికి రెక్కలు

మొదటి పేజీ తరువాయి...

నిర్వహించారు. రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు గారు ఈ కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో షాద్‌నగర్ ఎమ్మెల్యే, ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ చైర్మన్ వీర్లపల్లి శంకర్ గారు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ గారు మాట్లాడుతూ.. షాద్‌నగర్ నియోజకవర్గంలోని తిగాపూర్ గ్రామంలో అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన ఏరోస్పేస్ టూలింగ్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటు కావడం ఎంతో సంతోషకరమైన విషయమని అన్నారు. ఈ కేంద్రం షాద్‌నగర్ పారిశ్రామిక ప్రగతికి మరో మైలురాయిగా నిలుస్తుందని పేర్కొన్నారు.





విమానాలు, ఏరో ఇంజిన్ల తయారీ, నిర్వహణకు అవసరమైన అత్యాధునిక టూల్స్, ఫిక్చర్లను ఈ కేంద్రంలో తయారు చేయనున్నారని, ఇప్పటివరకు దిగుమతులపై ఆధారపడిన ఈ రంగంలో దేశీయ తయారీ సామర్థ్యాన్ని పెంపొందించేందుకు ఈ సంస్థ కీలక పాత్ర పోషించనుందని తెలిపారు.

హైదరాబాద్‌ను అంతర్జాతీయ స్థాయి ప్రెసిషన్ ఇంజినీరింగ్ హబ్‌గా తీర్చిదిద్దడంతో పాటు, తెలంగాణ రాష్ట్రంలో ఆధునిక పరిశ్రమల అభివృద్ధికి, స్థానిక యువతకు నైపుణ్యాభివృద్ధి మరియు ఉపాధి అవకాశాల కల్పనకు ఇటువంటి పరిశ్రమలు ఎంతగానో దోహదపడతాయని అన్నారు.

రాష్ట్రంలో పెట్టుబడులకు అనుకూలమైన పారిశ్రామిక వాతావరణాన్ని కల్పిస్తూ, పారిశ్రామిక అభివృద్ధితో పాటు స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. షాద్‌నగర్ ప్రాంతంలో మరిన్ని పరిశ్రమలు ఏర్పాటు కావడానికి ప్రభుత్వం తరపున పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు.

ఈ సందర్భంగా జేహెచ్ ఏరోస్పేస్ సంస్థ ప్రతినిధులు విశాల్, వెంకటేష్‌తో పాటు సంస్థ బృందానికి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ గారు హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. సంస్థ మరింత అభివృద్ధి సాధించి, షాద్‌నగర్ నియోజకవర్గ పారిశ్రామిక రంగానికి, తెలంగాణ రాష్ట్ర ప్రగతికి విశేషంగా దోహదపడాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కొత్తూర్ మండల అధ్యక్షుడు శేఖర్ రెడ్డి,మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్,మాజీ మండల అధ్యక్షుడు హరినాథ్ రెడ్డి,అంబటి ప్రభాకర్,సాయిలు,కొర్ర రవి,ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజల దరికి ప్రగతి ఫలాలు

అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం

మంచిర్యాల జిల్లాలో 10,529 నూతన పింఛన్లు మంజూరు

రాష్ట్ర మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి





మందమర్రి, అక్షిత ప్రతినిధి: అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించి, పేదలకు ఆర్థిక భరోసా కల్పించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగారాలు, గనులు, భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి అన్నారు. మంగళవారం క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలోని ఎన్‌వీఆర్ గార్డెన్స్‌లో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్‌తో కలిసి నూతన చేయూత పింఛన్ లబ్ధిదారులకు మంజూరు పత్రాలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. మంచిర్యాల జిల్లాలో నవంబరు నెలకు సంబంధించి 10,529 నూతన చేయూత పింఛన్లు మంజూరైనట్లు తెలిపారు. వీటిలో దివ్యాంగులకు 2,058, వితంతువులకు 6,532, చేనేత కార్మికులకు 22, గీత కార్మికులకు 325, ఒంటరి మహిళలకు 1,592 పింఛన్లు ఉన్నాయన్నారు. క్యాతనపల్లి, మందమర్రి ప్రాంతాలకు చెందిన 1,040 మందికి పింఛన్ మంజూరు పత్రాలు అందించినట్లు పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు నాలుగు లక్షల మందికి కొత్తగా పింఛన్లు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. పేదల సొంతింటి కల నెరవేర్చేందుకు ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అమలు చేస్తున్నామని, చెన్నూరు నియోజకవర్గంలో 5,500 ఇళ్ల మంజూరుకు చర్యలు తీసుకున్నామని చెప్పారు. ఇప్పటివరకు సుమారు 1,800 ఇళ్ల నిర్మాణాలు పూర్తయ్యాయన్నారు. ఉచిత విద్యుత్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, సన్నబియ్యం పంపిణీ, ఆరోగ్యశ్రీ వంటి పథకాలతో ప్రజలకు ప్రభుత్వం అండగా నిలుస్తోందన్నారు.చెన్నూరు నియోజకవర్గ అభివృద్ధికి సుమారు రూ.800 కోట్ల విలువైన పనులు వివిధ దశల్లో కొనసాగుతున్నాయని తెలిపారు. రోడ్లు, డ్రైనేజీలు, తాగునీరు, విద్య, వైద్య రంగాలకు ప్రాధాన్యత ఇస్తున్నామని పేర్కొన్నారు. యువతకు నైపుణ్య శిక్షణ అందించి ఉపాధి అవకాశాలు కల్పించేందుకు అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లను ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా యోజన ద్వారా అర్హులకు రూ.5 లక్షల బీమా సదుపాయం కల్పించనున్నట్లు తెలిపారు.జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ.. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. దివ్యాంగుల పింఛన్లకు 40 శాతం లేదా అంతకంటే ఎక్కువ వైకల్యం ఉన్నట్లు వైద్యులు ధ్రువీకరించాలని వివరించారు. సాంకేతిక కారణాలతో పింఛన్లు పొందని అర్హుల వివరాలను పరిశీలించి సమస్యలు పరిష్కరిస్తామని చెప్పారు.అనంతరం మంత్రి, కలెక్టర్ కార్యక్రమ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన వివిధ కౌంటర్లను పరిశీలించారు. అంతకుముందు కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి అదనపు గదుల నిర్మాణ పనులను పరిశీలించారు. భోజనశాలను వెంటనే వినియోగంలోకి తీసుకురావాలని అధికారులకు సూచించారు.

జైపూర్‌లోనూ పింఛన్ల పంపిణీ

జైపూర్ మండలం దుబ్బపల్లి రోడ్డులోని పి.ఎల్.ఎన్.ఆర్. గార్డెన్స్‌లో నిర్వహించిన కార్యక్రమంలో మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి, కలెక్టర్ కుమార్ దీపక్ నూతన పింఛన్ మంజూరు పత్రాలను పంపిణీ చేశారు. జైపూర్ మండలంలో 509 మంది, భీమారం మండలంలో 231 మంది లబ్ధిదారులకు పింఛన్లు మంజూరైనట్లు కలెక్టర్ తెలిపారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. జైపూర్ విద్యుత్ కేంద్రం ద్వారా స్థానిక యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తామని, రామకృష్ణాపూర్ ప్రాంతంలో కొత్త బొగ్గు గని ప్రారంభానికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. చెన్నూరులో ఈ నెల 24, 25 తేదీల్లో 100 పడకల ఆసుపత్రి ప్రారంభానికి ఏర్పాట్లు చేస్తున్నట్లు వెల్లడించారు. అర్హులైన వారు ప్రభుత్వ పథకాలు అందకపోతే అధికారులకు అర్జీలు సమర్పించాలని కలెక్టర్ సూచించారు.ఈ కార్యక్రమాల్లో సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.


జీవిత బీమా పథకం అమలుకు పకడ్బందీ ఏర్పాట్లు

పథకంపై పెద్ద ఎత్తున ప్రచారం అవసరం.

19వ తేదీ నుంచి జిల్లావ్యాప్తంగా ప్రత్యేక శిబిరాలు

రేషన్ షాపుల వారీగా లబ్ధిదారుల గుర్తింపు.

జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



గద్వాల అక్షిత ప్రతినిధి: ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం అమలులో భాగంగా జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీల పరిధిలో ప్రత్యేక శిబిరాల నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లను పకడ్బందీగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అధికారులను ఆదేశించారు.

మంగళవారం క్యాంపు కార్యాలయం నుంచి మండల ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలు, తహసీల్దార్లు, మున్సిపల్ కమిషనర్లు, సంబంధిత ఇతర అధికారులతో పథకం అమలు సన్నద్ధతపై జిల్లా కలెక్టర్ వెబ్ ఎక్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నవంబర్ 19.2026 నుంచి ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని ప్రవేశపెడుతున్నందున జిల్లావ్యాప్తంగా ప్రత్యేక శిబిరాలు ప్రారంభం కానున్నందున అధికారులు ముందస్తు కార్యాచరణతో సిద్ధంగా ఉండాలన్నారు.

రేషన్ కార్డుదారుల డేటాను ప్రతి మండలానికి పంపించడం జరుగుతుందని దీని ఆధారంగా ఆయా రేషన్ దుకాణాల పరిధిలోని లబ్ధిదారులందరి చేత బీమా పథకానికి దరఖాస్తు చేయించేలా ప్రణాళికతో అధికారులు ముందుకెళ్లాలన్నారు. పథకం పకడ్బందీ అమలుకు నవంబర్18న స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు, అధికారులు, రేషన్ డీలర్లు, తదితరులతో ఆయా మండలాల ఉన్నతాధికారులు సమన్వయ సమావేశాలు నిర్వహించి తగు సూచనలు చేయాలన్నారు.

గ్రామీణ ప్రాంతాల్లో ప్రతి గ్రామ పంచాయతీకి ఒక ప్రత్యేక శిబిరం ఏర్పాటు చేయాలని, ఇందుకోసం అనువైన ప్రదేశాన్ని గుర్తించి అవసరమైన టెంట్లు, టేబుళ్లు, కుర్చీలు, ఫ్లెక్సీలు తదితర సౌకర్యాలు కల్పించాలని సూచించారు. పట్టణ ప్రాంతాల్లో ప్రత్యేక దృష్టి సారించాలని మూడు, నాలుగు వార్డులు కలిపి ఒకచోట శిబిరాన్ని ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపట్టాలన్నారు.

రేషన్ కార్డ్ దారుల దరఖాస్తులను పూరించడం,ఇతర విధుల్లో మహిళా స్వయం సహాయక సంఘాల సిబ్బంది సేవలను కూడా వినియోగించుకోవచ్చని సూచించారు.

మున్సిపల్ కమిషనర్లు, తహసీల్దార్లు,వార్డు అధికారులు,రేషన్ షాపు డీలర్లు సమన్వయంతో పనిచేస్తూ అవసరాన్ని బట్టి ఒకటి కంటే ఎక్కువ రేషన్ షాపులకు కలిపి ఒకే చోట శిబిరం ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు.

పథకం గురించి ప్రజలకు పూర్తిస్థాయిలో అవగాహన కలిగేలా అన్ని ప్రాంతాల్లో పెద్ద ఎత్తున ప్రచారం కల్పించాలని ఆదేశించారు.

కుటుంబ యజమాని పేరిట బీమా దరఖాస్తు.

కుటుంబాన్ని పోషించే యజమాని పేరిట బీమా దరఖాస్తు చేసుకునేందుకు 18-59 ఏళ్లలోపు వారందరూ ఈ పథకానికి అర్హులని పేర్కొన్నారు. ఫలితంగా సంపాదించే వ్యక్తి అకస్మాత్తుగా మృతి చెందిన సందర్భంలో ఆయా కుటుంబాలు ఇబ్బంది పడకుండా భీమా కంపెనీల సహకారంతో ప్రభుత్వం రూ.5 లక్షలను ఇస్తుండడంతో ఆర్థిక భరోసా లభిస్తుందని తెలిపారు.

దరఖాస్తుదారుడు తమ నామినీలుగా కుటుంబ సభ్యుల్లోని ఒకరి కంటే ఎక్కువ మందిని కూడా సూచించేందుకు అవకాశం కల్పించినందున అందుకు అనుగుణంగా ముందుకెళ్లడం జరుగుతుందన్నారు.

దరఖాస్తులను దుర్వినియోగం చేస్తే కఠిన చర్యలు.

రేషన్ కార్డుల ఆధారంగా లబ్ధిదారుల వివరాలతో ముందస్తుగా నింపిన దరఖాస్తులను రేషన్ షాపుల వారీగా సిద్ధం చేసి సంబంధిత అధికారులకు అందజేయాలని కలెక్టర్ సూచించారు. రేషన్ కార్డులు లేని కుటుంబాలకు ఆధార్ ఆధారిత ధ్రువీకరణ ద్వారా దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించాలని, అటువంటి వారు తప్పనిసరిగా ఆధార్ కార్డు తీసుకురావాలని తెలిపారు.

లబ్ధిదారుల పూర్తి వివరాలతో, సంతకంతో పూరించిన దరఖాస్తులను పోగొట్టడం, ఎక్కడపడితే అక్కడ పడేయడం వంటి దుర్వినియోగానికి పాల్పడే అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు.

పూరించిన దరఖాస్తులను రోజువారీగా జాగ్రత్తగా భద్రపరచాలని ఆదేశించారు.

దరఖాస్తుల నమోదు ప్రక్రియను సులభతరం చేసేందుకు ప్రత్యేక యాప్,ఆన్‌లైన్ నమోదు సదుపాయాలు కల్పిస్తున్నట్లు తెలిపారు.

తహసీల్దార్ కార్యాలయాలు, ఎంపీడీవో కార్యాలయాల్లోని ఆపరేటర్లకు ఆన్‌లైన్ నమోదు విధానంపై శిక్షణ ఇవ్వాలని ఆదేశించారు. కంప్యూటర్, ప్రింటర్ సదుపాయాలు అందుబాటులో ఉన్న శిబిరాల్లో దరఖాస్తుల ఆన్‌లైన్ నమోదు, ప్రింటింగ్, లబ్ధిదారుల సంతకాల ప్రక్రియను అక్కడికక్కడే ఎప్పటికప్పుడు పూర్తి చేయాలని సూచించారు.

ప్రతి మండలం, మున్సిపాలిటీ పరిధిలో రోజువారీ పురోగతిని పర్యవేక్షించేందుకు ప్రత్యేక ఎక్సెల్ ట్రాకింగ్ షీట్ నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. మొత్తం రేషన్ కార్డుదారుల సంఖ్య, అందిన దరఖాస్తులు, ఆన్‌లైన్‌లో నమోదు చేసిన దరఖాస్తులు, పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులు, పెండింగ్‌కు గల కారణాలు, ఆధార్ ఆధారిత దరఖాస్తుల వివరాలను ప్రతిరోజూ నమోదు చేయాలన్నారు.

ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు తమ పరిధిలోని శిబిరాల పురోగతిని నిరంతరం పర్యవేక్షిస్తూ అక్కడ ఎలాంటి సమస్యలు ఉత్పన్నం అవ్వకుండా పకడ్బందీ పర్యవేక్షణ చేస్తుండాలని ఆదేశించారు.

రోజువారీ నివేదికలను జిల్లా యంత్రాంగానికి సమర్పించాలని తెలిపారు. పథకం అమలులో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా రెవెన్యూ, పంచాయతీరాజ్, మున్సిపల్, పౌరసరఫరాల శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని,

ఈ నెల 19వ తేదీ నాటికి అన్ని శిబిరాలు పూర్తి స్థాయిలో ప్రారంభమయ్యేలా తగు చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.

ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ నర్సింగరావు, ఎంపీడీవోలు, తహసీల్దార్లు, మున్సిపల్ కమిషనర్లు, సంబంధిత శాఖల ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

కొత్త పింఛన్ల మంజూరు పత్రాలు పంపిణీ

వరంగల్, అక్షిత బ్యూరో: నూతన చేయూత పింఛన్ల మంజూరు ఉత్తర్వుల పంపిణీ కార్యక్రమంలో వరంగల్ తూర్పు ఎమ్మెల్యే కొండా సురేఖ,కూడా చైర్మెన్ గుండు సుధారాణి,గ్రంధాలయ సంస్థ చైర్మన్ మీసాల ప్రకాష్ ,జిల్లా కలెక్టర్ డా, సత్య శారద, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కమిషనర్ టి వెంకన్న పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతనంగా పింఛన్లు మంజూరైన లబ్ధిదారులకు మంజూరు ఉత్తర్వులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పలువురు ప్రజా ప్రతినిధులు,అధికారులు పాల్గొన్నారు.



రామన్నపేట 9వ వార్డులో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పనులకు శంకుస్థాపన



రామన్నపేట అక్షిత ప్రతినిధి: పట్టణంలోని 9వ వార్డులో మౌలిక వసతుల కల్పనలో భాగంగా అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. వార్డులోని ముత్తినేని మల్లేశం ఇంటి నుంచి రాజేష్ ఇంటి వరకు చేపట్టనున్న ఈ పనులతో స్థానిక ప్రజలకు డ్రైనేజీ సమస్యల నుంచి ఉపశమనం కలగనుంది. రామన్నపేట పట్టణంలో ప్రజల అవసరాలను గుర్తిస్తూ, ఆయా వార్డుల్లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యతనిస్తూ అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు ఈ సందర్భంగా పేర్కొన్నారు. మురుగునీటి సమస్యలు తలెత్తకుండా అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేయడం ద్వారా పరిసరాల పరిశుభ్రత మెరుగుపడటంతో పాటు ప్రజలకు సౌకర్యం కలుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మోటె రమేష్, పంచాయతీ కార్యదర్శి సైదిరెడ్డి, వార్డు సభ్యులు నోముల అనిత యాదయ్య, కొమ్ము రామస్వామి, మోటె మహేష్, బండ లింగస్వామి, నకిరేకంటి సుదర్శన్, ఉట్కూరి శ్రీను, రాపోలు రాజశేఖర్, చెరుకు లక్ష్మయ్య, నోముల ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

చేనేత విశిష్టతను తెలుసుకున్న కృష్ణవేణి విద్యార్థులు

చేనేత కార్మికుల పనితీరును ప్రత్యక్షంగా పరిశీలించిన విద్యార్థులు



రామన్నపేట, అక్షిత ప్రతినిధి: పుస్తకాలకే పరిమితం కాకుండా విద్యార్థులకు క్షేత్రస్థాయిలో ప్రత్యక్ష జ్ఞానాన్ని అందించాలనే ఉద్దేశంతో రామన్నపేటలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్ వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. చేనేత వస్త్రాలు, వాటి తయారీ విధానం, చేనేత రంగం విశిష్టతపై విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు మంగళవారం ఫీల్డ్ వర్క్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాల హైస్కూల్ విద్యార్థులు రామన్నపేట పద్మశాలి కాలనీలోని పలు చేనేత కుటుంబాలను సందర్శించారు. అక్కడ చేనేత కార్మికులు నిర్వహిస్తున్న పనులను నేరుగా పరిశీలించారు. నూలు తయారీ నుంచి మగ్గం నడిపే విధానం వరకు, చేనేత చీరలు, ధోవతులు ఇతర వస్త్ర ఉత్పత్తుల తయారీ ప్రక్రియను స్వయంగా చూసి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా చేనేత కార్మికులు విద్యార్థులకు మగ్గం పనితీరును వివరించడంతో పాటు చేతితో నేసే వస్త్రాల ప్రత్యేకత, వాటి తయారీలో శ్రమ, నైపుణ్యం, కళాత్మకత గురించి వివరించారు. యంత్రాల ద్వారా తయారయ్యే వస్త్రాలకు, సంప్రదాయ పద్ధతిలో చేతితో నేసే చేనేత వస్త్రాలకు మధ్య ఉన్న తేడాలను విద్యార్థులు ఆసక్తిగా అడిగి తెలుసుకున్నారు. చేనేత అనేది కేవలం వస్త్ర తయారీ మాత్రమే కాదని, తరతరాలుగా కొనసాగుతున్న భారతీయ సంప్రదాయ కళ అని విద్యార్థులు ఈ క్షేత్రస్థాయి పర్యటన ద్వారా అవగాహన పొందారు. ఇలాంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థుల్లో వృత్తుల పట్ల గౌరవం, స్థానిక కళలు, సంస్కృతిపై ఆసక్తి పెంపొందుతుందని పాఠశాల యాజమాన్యం పేర్కొంది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ బి. సురేష్, ఉపాధ్యాయులు ఎం.డి. అలీముద్దీన్, కె. లావణ్య తదితరులు పాల్గొన్నారు.

లింగారెడ్డి గూడలో 25 మందికి నూతన పింఛన్ల పంపిణీ

అంగన్వాడీ చిన్నారులకు ప్రభుత్వ ఆధ్వర్యంలో దుస్తుల పంపిణీ



షాద్ నగర్, అక్షిత ప్రతినిధి: లింగారెడ్డి గూడ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నూతనంగా మంజూరైన సుమారు 25 పింఛన్లను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ ఎంసీ ప్రవీణ్ కుమార్, ఉపసర్పంచ్ ఎర్రోళ్ల అశోక్ ముఖ్య అతిథులుగా హాజరై లబ్ధిదారులకు పింఛన్లు అందజేశారు. అదేవిధంగా గ్రామంలోని అంగన్వాడీ కేంద్రానికి చెందిన 25 మంది చిన్నారులకు ప్రభుత్వం తరఫున దుస్తులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు వట్టెల మల్లేష్ యాదవ్, సాయికుమార్, ఎర్రోళ్ల మమత, సింగిల్ విండో డైరెక్టర్ లక్ష్మీకాంత్ రెడ్డి, మెహరాజ్, శశాంక్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు సురేష్ గౌడ్, శ్రీధర్ గౌడ్, గోదా రమేష్, షాబాద్ శంకరయ్య, నరేందర్ రెడ్డి, గోదా జంగయ్య, మంగలి మల్లేష్, గంటెల శంకరయ్య, భోగ్రామ్ యాదయ్య తదితరులు పాల్గొన్నారు. పింఛన్లు అందుకున్న వారిలో గోదా అంజమ్మ, మాగురు లక్ష్మి, చీపిరి యాదమ్మ, సందు నాగమణి, పుంజాల లక్ష్మమ్మ, కటిక స్వప్న, ఎర్రోళ్ల పార్వతమ్మ, ఎర్రోళ్ల సుజాత, జిలకర పద్మ, రజియా బేగం, మంగలి అనిత, బాలనగర్ అంజయ్య గౌడ్, చిన్నమల్ల లక్ష్మయ్య, గంటల మనస్వి, భీమ్ సుగుణమ్మ, దీం విజయలక్ష్మి, మంతెన వెంకట వంశీ, భీష్వ వివేకానంద, వట్టెల రమాదేవి, కటిక మానస, రంగంపల్లి మౌనిక, పంగ కుసుమమ్మ, కందూరి అంజయ్య గౌడ్, భీష్మ అనంతయ్య, బక్కని మానెమ్మ తదితరులు ఉన్నారు..

పంజా విసురుతున్న చలి...!

క్రమంగా పడిపోతున్న ఉష్ణోగ్రతలు.. ఉదయం, రాత్రివేళల్లో చల్లగాలుల ఉధృతి...!

గజగజ వణుకుతున్న జనం.. చలి మంటలే గ్రామీణులకు వెచ్చని నేస్తాలు...!

స్వెటర్లు, మఫ్లర్లకు పెరుగుతున్న గిరాకీ.. !



కరీంనగర్ అక్షిత బ్యూరో: చలి పులిలా పంజా విసురుతోంది.. వాతావరణంలో చోటుచేసుకుంటున్న మార్పులతో ఉష్ణోగ్రతలు క్రమంగా తగ్గుముఖం పడుతుండగా.. చల్లటి గాలులు జనజీవనాన్ని తాకుతున్నాయి. ముఖ్యంగా ఉదయం, రాత్రివేళల్లో వీస్తున్న చలిగాలులతో ప్రజలు గజగజ వణుకుతున్నారు. తెల్లవారుజామున మంచు తెరలు, చల్లటి గాలుల మధ్య రోజువారీ పనులకు వెళ్లాల్సిన పరిస్థితి సామాన్యులను ఇబ్బందులకు గురిచేస్తోంది. పగటిపూట ఎండ కాస్త ఉపశమనం కలిగిస్తున్నా.. సూర్యుడు అస్తమించగానే చలి తన ప్రతాపాన్ని చూపిస్తోంది. సాయంత్రం ఆరు గంటలు దాటిందంటే చాలు.. రహదారులు క్రమంగా నిర్మానుష్యంగా మారుతున్నాయి. ఒకవైపు చలి నుంచి రక్షణ కోసం ఉన్ని దుస్తుల కొనుగోళ్లు పెరుగుతుండగా.. మరోవైపు గ్రామీణ ప్రాంతాల్లో చలి మంటల చుట్టూ చేరి వెచ్చదనం పొందుతున్న దృశ్యాలు కనిపిస్తున్నాయి.

"మారుతున్న వాతావరణం.. వణుకుతున్న జనజీవనం"

నవంబర్ నెల ప్రారంభం నుంచి వాతావరణంలో మార్పులు స్పష్టంగా కనిపిస్తున్నాయి. వర్షాకాలం ముగిసి శీతాకాలం ప్రారంభం కావడంతో పగలు, రాత్రి ఉష్ణోగ్రతల మధ్య వ్యత్యాసం పెరుగుతోంది. పగటిపూట సూర్యరశ్మి ఉన్నప్పటికీ సాయంత్రం వేళ నుంచి చల్లదనం మొదలవుతోంది. తెల్లవారుజామున బయటకు రావాలంటేనే ప్రజలు ఒకటికి రెండుసార్లు ఆలోచిస్తున్నారు. వాతావరణ శాఖ గణాంకాల ప్రకారం నవంబర్ 17న కరీంనగర్‌లో కనిష్ఠ ఉష్ణోగ్రత 18.7 డిగ్రీల సెల్సియస్‌గా నమోదైనట్లు సమాచారం. రానున్న రోజుల్లో వాతావరణ పరిస్థితులను బట్టి ఉష్ణోగ్రతల్లో మరిన్ని మార్పులు చోటుచేసుకునే అవకాశం ఉంది. చలి తీవ్రత పెరుగుతుందన్న భావనతో ప్రజలు ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటున్నారు.

"గ్రామాల్లో చలి మంటలే వెచ్చని నేస్తాలు"

పల్లెల్లో చలికాలపు దృశ్యాలు ప్రత్యేకంగా కనిపిస్తున్నాయి. పగలంతా పొలం పనులు, కూలీ పనులతో అలసిపోయిన గ్రామీణులు సాయంత్రం కాగానే చలిని తట్టుకోలేక ఇళ్ల ముందు, వీధి కూడళ్ల వద్ద చలి మంటలు వేసుకుంటున్నారు. చుట్టూ చేరి మంటల వెచ్చదనాన్ని ఆస్వాదిస్తూ కబుర్లు చెప్పుకుంటున్నారు. తెల్లవారుజామున వ్యవసాయ పనులకు వెళ్లే రైతులు, కూలీలు చలిగాలులను ఎదుర్కొంటూ తమ పనులను కొనసాగిస్తున్నారు. రెక్కాడితే గానీ డొక్కాడని నిరుపేద కూలీలకు చలి నుంచి తప్పించుకునే అవకాశం కూడా ఉండటం లేదు. చలి ఎంతగా వణికిస్తున్నా.. కుటుంబ పోషణ కోసం పనులకు వెళ్లక తప్పని పరిస్థితి వారిది. ముఖ్యంగా వృద్ధులు, ఒంటరిగా నివసించే నిరుపేదలు చలికాలంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

"స్వెటర్లు, మఫ్లర్లకు పెరిగిన గిరాకీ"

చలి ప్రభావం పెరుగుతుండటంతో ఉన్ని దుస్తుల వ్యాపారానికి ఊపొస్తోంది. కరీంనగర్ నగరంలోని వస్త్ర దుకాణాలు, ఫుట్‌పాత్‌లపై ఏర్పాటు చేసిన తాత్కాలిక విక్రయ కేంద్రాల్లో స్వెటర్లు, జర్కిన్లు, మంకీ క్యాపులు, మఫ్లర్లు, చేతి తొడుగులు, దుప్పట్ల అమ్మకాలు జోరందుకుంటున్నాయి. ముఖ్యంగా పిల్లలు, వృద్ధుల కోసం వెచ్చని దుస్తులు కొనుగోలు చేసేందుకు కుటుంబ సభ్యులు ఆసక్తి చూపుతున్నారు. చలి నుంచి రక్షణ పొందేందుకు అవసరమైన దుస్తులను ముందుగానే సమకూర్చుకుంటున్నారు. చలి పెరిగే కొద్దీ తమ వ్యాపారం మరింత పుంజుకుంటుందని చిరు వ్యాపారులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

ఖేలో ఇండియా యూత్ గేమ్స్ ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా

రాష్ట్ర ప్రభుత్వ క్రీడల సలహాదారు జితేందర్ రెడ్డి



మహబూబ్ నగర్,అక్షిత న్యూస్: మహబూబ్‌నగర్ పట్టణంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న ఖేలో ఇండియా యూత్ గేమ్స్ జాతీయ స్థాయి కబడ్డీ పోటీలకు సంబంధించి క్రీడాకారుల వసతి ఏర్పాట్లను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ క్రీడల సలహాదారు జితేందర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తాతో కలిసి మంగళవారం పరిశీలించారు.

ఈ సందర్భంగా బోయపల్లి సమీపంలోని తెలంగాణ మైనారిటీ గురుకుల బాలుర పాఠశాల, కళాశాల-1ను సందర్శించి క్రీడాకారుల బస కోసం ఏర్పాటు చేస్తున్న వసతి గదులు, డార్మిటరీలు, మరుగుదొడ్లు, తాగునీటి సౌకర్యాలను పరిశీలించారు. క్రీడాకారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని మౌలిక సదుపాయాలను ముందుగానే సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు.

డిసెంబర్ 11 నుండి 22 వరకు నిర్వహించే ఖేలో ఇండియా యూత్ గేమ్స్‌ను విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని, క్రీడాకారులకు నాణ్యమైన వసతి, అవసరమైన సౌకర్యాలు కల్పించాలని జితేందర్ రెడ్డి, కలెక్టర్ ఖుష్బూ గుప్తా సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పి మధుసూదన్ నాయక్, అసిస్టెంట్ కలెక్టర్ అండర్ ట్రైనీ సాయి శివాని, జిల్లా రెవెన్యూ అధికారి ఎ.నిర్మలా, మున్సిపల్ కమిషనర్ రామానుజుల రెడ్డి, డిప్యూటీ మేయర్ మారేపల్లి సురేందర్ రెడ్డి, జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి ఛత్రు నాయక్, జిల్లా క్రీడల అధికారి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

33 ఏళ్లుగా నరక యాతన అనుభవిస్తున్నా

కేంద్ర మంత్రి బండి సంజయ్‌కు మాజీ సర్పంచ్, నక్సల్స్ బాధితుడు శ్రీనివాసరెడ్డి వినతి.



కరీంనగర్ అక్షిత బ్యూరో: 'సార్ నేను సర్పంచ్ గా ఉన్న టైంలో పోలీస్ ఇన్ ఫార్మర్ గా పనిచేస్తూ నక్సల్స్ సమాచారం ఇచ్చేవాడిని. ఇది గమనించి నక్సల్స్ నన్ను పట్టుకుని చేతులు కట్టేసి చిత్రహింసలు పెట్టారు. నాపై కాల్పులు జరిపారు. నా నడుము విరిగింది. నడుము నుండి కింద కాళ్ల వరకు స్పర్శ కోల్పోయి నరక యాతన అనుభవిస్తున్నా. గత 33 ఏళ్లుగా చావలేక బతుకుతున్నా."అంటూ సిద్దిపేట జిల్లా అక్కన్నపేట మండలం నందారం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ వద్ద గోడు వెళ్లబోసుకున్నాడు. భార్యను వెంట పెట్టుకుని ఆటోలో మంగళవారం ఉదయం కరీంనగర్ ఎంపీ కార్యాలయానికి వచ్చిన శ్రీనివాస్ రెడ్డి ఆటో నుండి దిగలేని స్థితిలో ఉండటాన్ని గమనించిన కేంద్ర మంత్రి స్వయంగా ఆఫీస్ నుండి తానే బయటకు వచ్చి ఆటోలోనున్న శ్రీనివాస్ రెడ్డిని కలిశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ కు వినతి పత్రం అందజేశారు. 33 ఏళ్ల క్రితం నక్సల్స్ జరిపిన కాల్పులు, పెట్టిన చిత్ర హింసల వల్ల పూర్తిగా వికలాంగుడినై మంచానికే పరిమితమయ్యానని వాపోయారు. ఆనాడు నక్సల్స్ జరిపిన కాల్పుల మూలంగా ఇప్పటికీ బుల్లెట్ తనలోనే ఉందని, మల మూత్రాలు కూడా విసర్జించలేని దుస్థితిలో ఉన్నానని ఆవేదన వ్యక్తం చేశారు. జీవితాంతం మందులతోనే గడపాలని డాక్టర్లు తేల్చారని, అయితే తన కుంటుబ పరిస్థితి దారుణంగా ఉందని వాపోయారు. ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి ఎంఎస్సీ, బీఈడీ చేసిన తన కుమార్తెకు ప్రభుత్వ ఉద్యోగమిప్పించడంతోపాటు తాను బతికింత కాలం మందులు ఇప్పించాలని కోరారు. సానుకూలంగా స్పందించిన కేంద్ర మంత్రి బండి సంజయ్ తప్పకుండా రాష్ట్ర ప్రభుత్వం ద్రుష్టికి తీసుకెళ్లి న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు.

కాజీపేట వైఎస్ఆర్ నగర్ భూములపై పూర్తి ఆధారాలతో వాస్తవాలను వెల్లడించిన ఎమ్మెల్యే నాయిని...

రాజకీయ ఆరోపణలకు ధీటుగా సమాధానం..

వైస్సార్ నగర్ ప్రజలకు నేను అండగా ఉంటా..



కాజీపేట, అక్షిత ప్రతినిధి : కాజీపేట వైఎస్ఆర్ నగర్ భూములు, కాజీపేట చౌరస్తాలో నిర్మాణం చేపట్టిన భవనానికి సంబంధించిన అంశాలపై ఇటీవల బీఆర్ఎస్, బీజేపీ నాయకులతో పాటు కొన్ని హైదరాబాద్‌కు చెందిన యూట్యూబ్ ఛానళ్లు చేస్తున్న ఆరోపణలపై వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి మంగళవారం కాజీపేటలో మీడియా సమావేశం నిర్వహించి పూర్తి ఆధారాలతో స్పందించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. వైఎస్ఆర్ నగర్ భూములకు సంబంధించి ఇరానీ కుటుంబానికి చెందిన భూములు అర్బన్ ల్యాండ్ సీలింగ్ పరిధిలోకి రావడంతో అప్పట్లో కుటుంబ సభ్యులు హైకోర్టును ఆశ్రయించారని తెలిపారు. ఈ మేరకు న్యాయస్థానాన్ని ఆశ్రయించినట్లు వివరించారు. ఈ కేసు న్యాయపరిధిలో ఉండగానే 2019లో అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో, అప్పటి ఎమ్మెల్యే వినయ్ భాస్కర్ ప్రాతినిధ్యం వహిస్తున్న సమయంలో, సదరు భూములను నాలా కన్వర్షన్ చేసి ఇరానీ కుటుంబ సభ్యుల పేర్లపై ఎలా నమోదు చేశారనే అంశంపై ప్రశ్నించారు.

2018 వరకు సీలింగ్ భూములుగా రెవెన్యూ రికార్డుల్లో ఉన్న భూములు 2019లో ఏ విధంగా మార్పులకు గురయ్యాయో అధికారిక పహాణీలు, ఇతర రికార్డులతో సహా మీడియా ముందు ఉంచినట్లు తెలిపారు. కాజీపేట చౌరస్తాలో నిర్మించిన భవనానికి 2017లో అప్పటి కుడా చైర్మన్ మర్రి యాదవ రెడ్డి రెసిడెన్షియల్ భూమిని కమర్షియల్ అవసరాలకు అనుగుణంగా ఎలా మార్చారని ప్రశ్నించారు.మీ హయాంలో వైస్సార్ నగర్ ప్రజలకు తీవ్ర అన్యాయం చేసి ఇప్పుడు దొంగలే దొంగలు అన్నట్టు మాట్లాడటం సిగ్గుచేటు అని అన్నారు. భవన నిర్మాణానికి సంబంధించిన అనుమతులు, సెట్‌బ్యాక్‌లు, నిర్మాణ మార్పులు, ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ ఓ సి మంజూరు వంటి అంశాలపై కూడా పత్రాలను మీడియాకు చూపిస్తూ వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయం సంస్థ చైర్మన్ అజీజ్ ఖాన్,మాజీ కార్పొరేటర్లు జక్కుల రవీందర్,విజయశ్రీ రాజాలి,తోట వెంకటేశ్వర్లు,పోతుల శ్రీమాన్,అబూబకర్,డివిజన్ అధ్యక్షులు పాలడుగుల ఆంజనేయులు నాయకులు ,కార్యకర్తలు పాల్గొన్నారు.

పట్టభద్రుల గళమవుతా

మీ స్వరం అయ్యి మండలిలో కొట్లాడుతా

వరంగల్ నల్గొండ ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ నలమాస శ్రీకాంత్ గౌడ్

నిరుద్యోగ యువత ఆశయ సాధనకు కృషి

బహుజన బిడ్డను గెలిపిద్దాం

ఉద్యమ ఆకాంక్షలు నెరవేరుద్దాం

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఇన్చార్జ్ ఇస్మాయిల్



ఖమ్మం/అక్షిత బ్యూరో : పట్టభద్రుల గళమవుతానని మీ స్వరమై మండలిలో కొట్లాడతానని తెలంగాణ రక్షణ సేన ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ నలమాస శ్రీకాంత్ గౌడ్ పేర్కొన్నారు.

ఖమ్మం నగరంలోని వైరా రోడ్ లో ఉన్న నాగార్జున ఫంక్షన్ హాల్ లో తెలంగాణ రక్షణ సేన జిల్లా అధ్యక్షులు షేక్ హుస్సేన్ అధ్యక్షతన జరిగిన మీడియా సమావేశంలో డాక్టర్ నలమాస శ్రీకాంత్ గౌడ్ మాట్లాడారు.పాలక పక్షాలు సామాజిక న్యాయం పాటించకుండా అగ్రవర్ణాలకు పెద్దపీట వేయగా కాకతీయ విశ్వవిద్యాలయం నుండి తెలంగాణ ఉద్యమంలో అనేక సమస్యలు ఎదుర్కొని పోరాటం చేసిన బహుజన బిడ్డగా మీ ముందుకు తాను వస్తున్నానని అన్నారు. గతంలో వాగ్దానాలు చేసిన వ్యక్తులు పాలక పక్షాలకు తొత్తులుగా మారిన సందర్భంలో విద్యార్థి ఉద్యమ నాయకునిగా అందరికీ అండగా నిలుస్తానని నిరుద్యోగుల సమస్యలు తెలిసిన వాడిగా కాకతీయ విశ్వవిద్యాలయం విద్యార్థి గా పిహెచ్డి సాధించి ఎన్నో ఆటుపోట్లు ఎదురైనా పేదరికం నుంచి ప్రజా సమస్యలు తెలిసిన పౌరుడిగా మీ ముందుకు వస్తున్నానని అన్నారు. మీలో ఒకడిగా, ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాల బిడ్డగా నన్ను ఆశీర్వదించి సేవ చేసే భాగ్యం కల్పించాలని కోరారు. బీసీ బిడ్డగా ప్రాంత వాసిగా ఉద్యమ నేతగా తాను చేసిన సేవలను గుర్తు ఉంచుకొని తెలంగాణ రక్షణ సేన వ్యవస్థాపకురాలు కల్వకుంట్ల కవిత ఆశీర్వాదంతో తనకిచ్చిన ఈ టికెట్ అశోక్ నగర్ సాక్షిగా నిరుద్యోగులుగా అవస్థలు పడుతున్న యువత అందరికీ తాను అండగా ఉంటానని అన్నారు. గతంలో హామీలు ఇచ్చి గెలిచిన వ్యక్తులు అధికార పార్టీలకు తొత్తులుగా మారినట్లు తాను మారనని, ప్రమాణ పూర్తిగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు క్షేత్రస్థాయిలో తెలిసిన వ్యక్తిగా నెరవేరుస్తానని హామీ ఇచ్చారు.తనకు పట్టబద్రులు అవకాశం కల్పించి తన భుజాలపై చేతులు వేసి పనులు చేయించుకునే విధంగా నడుచుకుంటానని స్పష్టం చేశారు. ఈ రోజు వెలుగుమట్ల కార్యక్రమం మీకు తెలుసు ఉమ్మడి ఖమ్మం జిల్లా లో ఆ రోజు విశారదన్ మహారాజ్ తో కలసి 3రోజులు కవితమ్మ నిరవధిక దీక్ష చేసి 400 కుటుంబాలకు ఇండ్ల పట్టాలు ఇప్పించారని అన్నారు. రాహుల్ గాంధీ రోహిత్ వేముల చట్టం తెస్తామని ప్రమాణం చేసి పోయినాడు ఆ తర్వాత తాము హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ పోయి నిలదీస్తే రెండు రోజుల తరువాత మంత్రి వర్గాన్ని ఏర్పాటు చేసారన్నారు.ఈ రోజు ఖమ్మం అంటేనే సింగరేణి. అలాంటి సింగరేణినీ ఇక్కడి బొగ్గు గనులను కేంద్రం ప్రైవేట్ పరం చేస్తూ బొగ్గు గనులను అమ్ముతుంది. ఇక్కడ బిడ్డల ఉద్యోగాలను గాలి కీ వదిలేసి అమ్ముకొంటుందన్నారు. ఖమ్మం లో డిగ్రీ చేసి కోల్ బెల్ట్ లో కేటీపీస్ లో కాంట్రాక్ట్ కూలీలుగా ఖమ్మం పట్టభద్రుల బిడ్డలని మిగిలిపోతున్నారు. పోడు భూముల కోసం తన గ్రాడ్యుయేట్ బిడ్డలు పోరాడుతున్నారు. అయినా భూమి కి పట్టలేదు నిరుద్యోగ బిడ్డలకు ఉద్యోగం రావడం లేదు ఇది ప్రభుత్వం నిర్లక్ష్యం అని అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల ఇన్చార్జ్ ఇస్మాయిల్ మాట్లాడుతూ

తెలంగాణ రక్షణ సేన వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత దళిత బీసీ వర్గాల బిడ్డగా మహబూబాబాద్ ప్రాంతానికి చెందిన ఒక బీసీ బిడ్డను ఎమ్మెల్సీ ఎన్నికల్లో బరిలో నిలిపారని, పేద వర్గాల అభ్యున్నతి కోసం కవితమ్మ చేస్తున్న కృషికి వరంగల్ ఖమ్మం నల్గొండ పట్టభద్రులు అవకాశం కల్పించాలని కోరారు.

తెలంగాణ ఉద్యమం పేరుతో పార్టీ స్థాపించి రాజకీయ ప్రయోజనాల కోసం సొంత లాభాలు వాటాల కోసం భారతీయ రాష్ట్ర సమితిగా ఏర్పడి ప్రజల అభిప్రాయాలను ఉద్యమ ఆశయాలను నెరవేర్చకుండా భారత రాష్ట్ర సమితి ప్రజలను మోసం చేసిందని విమర్శించారు.విద్యార్థి ఉద్యమకారులను విస్మరించి కేవలం ఆర్థిక అవసరాలే ప్రధాన అంశాలుగా అభ్యర్థులను నిలబెట్టి ఉద్యమకారులకు మోసం చేసిందని ఆరోపించారు. తెలంగాణ ఉద్యమంలో సర్వం కోల్పోయిన వారిని పక్కన పెట్టి అంగ బలం అర్థ బలం ఉన్న వారిని రాజకీయాల ప్రాధాన్యతనిస్తూ ఉద్యమకారులకు మొండి చేయి చూపిందని అన్నారు.

అలాగే అధికార కాంగ్రెస్ పార్టీ అనేక హామీలు ఇచ్చి ఎన్నికల్లో విజయం సాధించినాక హామీలన్నీ తుంగలో తొక్కి అధికారమే పరమావధిగా రాజ్యమేలుతూ ప్రజలను మోసం చేస్తుందని అన్నారు. కేంద్రంలో అధికారం చెలాయిస్తున్న బిజెపి ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని ప్రజలకు కుచ్చుటోపి పెట్టిందని అన్నారు. దేశంలో ఉన్నటువంటి ఎల్ఐసి, బిఎస్ఎన్ఎల్ స్టాఫ్ సెలక్షన్ కమిషన్ రైల్వే, పోస్ట్ ఆఫీస్ ఇంకా అనేక రంగాలు ప్రైవేట్ పరం చేస్తూ ప్రజలను హత పాతాళానికి తొక్కేస్తుందని అన్నారు. ప్రజలతో సంబంధాలు లేని వారిని ఇతర ప్రాంతాల నుంచి తీసుకొచ్చి స్థానిక ప్రజలను ఇబ్బంది పెట్టే పరిస్థితులు తీసుకొస్తుందని ఎద్దేవా చేశారు.బిఆర్ఎస్ బీజేపీ పార్టీ లు పేపర్ లీక్ లు చేసిన దానిని నెమర వేసుకోవాలని కోరారు.ఈ సమావేశంలో కార్యక్రమం లో పార్లమెంట్ ఇంచార్జ్ అనితా చౌదరి జిల్లా ప్రధాన కార్యదర్శి వనం నాగేందర్ ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు బానోతు కిషన్ నాయక్ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు వీరన్న ఖమ్మం టౌన్ అధ్యక్షులు కర్లపూడి రఫీ టి ఆర్ టి యు రాష్ట్ర అధ్యక్షులు వీరభద్రం ఎస్టి సెల్ జిల్లా అధ్యక్షులు రాజ్ కుమార్ టిఆర్టియు జిల్లా అధ్యక్షుడు ప్రకాష్ సాగర్ వినోద్ సైదులు మురళి తదితరులు పాల్గొన్నారు.

నిర్మల్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలిగా అపర్ణ ప్రదీప్...

వరంగల్‌లో నియామక పత్రం అందజేసిన రాష్ట్ర అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ...



నిర్మల్, నవంబర్ 17 (అక్షిత ప్రతినిధి): నిర్మల్ జిల్లా మహిళా కాంగ్రెస్‌కు కొత్త నాయకత్వం బాధ్యతలు చేపట్టింది. జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలిగా మేదారం అపర్ణ ప్రదీప్ నియమితులయ్యారు. మంగళవారం వరంగల్‌లో జరిగిన కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ ఆమెకు అధికారికంగా నియామక పత్రాన్ని అందజేశారు.

ఈ సందర్భంగా అపర్ణ ప్రదీప్ మాట్లాడుతూ తనపై విశ్వాసం ఉంచి జిల్లా స్థాయి కీలక బాధ్యతలు అప్పగించిన కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తన నియామకానికి సహకరించిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, నిర్మల్ జిల్లా ఇన్‌చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు, డీసీసీ అధ్యక్షుడు, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు, మాజీ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి, నిర్మల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కూచాడి శ్రీహరిరావు, ముధోల్ మాజీ ఎమ్మెల్యే విఠల్ రెడ్డి, నారాయణరావు పటేల్‌లకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

అదేవిధంగా నిర్మల్ మున్సిపల్ చైర్‌పర్సన్ అప్పాల కావ్య, వైస్ చైర్మన్ గణేష్ చక్రవర్తి, రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు అల్లూరి కృష్ణవేణి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు పత్తి రెడ్డి రాజేశ్వర్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

మహిళా సమస్యల పరిష్కారమే ప్రాధాన్యం

తనకు అప్పగించిన బాధ్యతను పదవిగా కాకుండా ప్రజలకు, పార్టీకి సేవ చేసే గొప్ప అవకాశంగా భావిస్తున్నానని అపర్ణ ప్రదీప్ పేర్కొన్నారు. జిల్లాలోని ప్రతి మహిళకు కాంగ్రెస్ పార్టీలో సముచిత స్థానం కల్పించేందుకు కృషి చేస్తానని, మహిళల సమస్యల పరిష్కారానికి నిరంతరం అందుబాటులో ఉంటానని తెలిపారు.

గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు మహిళా కాంగ్రెస్‌ను మరింత బలోపేతం చేస్తూ, మహిళలను రాజకీయంగా చైతన్యవంతులను చేయడమే తన లక్ష్యమన్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకుల సహకారంతో సమష్టిగా పనిచేసి కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని మేదారం అపర్ణ ప్రదీప్ ధీమా వ్యక్తం చేశారు...

రంగశాయిపేటలో విషాదం పెంపుడు కుక్కతో సహా దంపతుల ఆత్మహత్య?

ఉరివేసుకుని నలబోతుల శోభ, సంజయ్ బలవన్మరణం



వరంగల్,అక్షిత బ్యూరో: వరంగల్ నగరంలోని రంగశాయిపేటలో విషాద ఘటన చోటుచేసుకుంది. నలబోతుల శోభ, సంజయ్ దంపతులు ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డారు. అయితే ఆత్మహత్యకు ముందు తమ పెంపుడు కుక్కను చంపి తర్వాత వారు ఆత్మహత్య చేసుకున్నట్లు తెలుస్తోంది.సంఘటన పై విచారణ జరుగుతుందని పూర్తి వివరాలు తెలియాల్సి ఉందని అన్నారు.

అంబేడ్కర్ నేషనల్ అవార్డు అందుకున్న వడ్డేపల్లి వెంకటేష్



రామన్నపేట అక్షిత ప్రతినిధి: యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలం పల్లివాడ గ్రామానికి చెందిన దళితరత్న యువజన సంఘం అధ్యక్షుడు వడ్డేపల్లి వెంకటేష్‌కు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ నేషనల్ అవార్డు--2026 లభించింది. నవంబర్ 15న న్యూఢిల్లీలోని కరోల్ బాగ్‌లో బహుజన సాహిత్య అకాడమీ నిర్వహించిన 20వ జాతీయ మహాసభల్లో అకాడమీ జాతీయ అధ్యక్షుడు, అవార్డు సెలక్షన్ కమిటీ జాతీయ చైర్మన్ నల్లా రాధాకృష్ణ ఆధ్వర్యంలో ఈ పురస్కారాన్ని ప్రదానం చేశారు. తల్లిదండ్రులు వడ్డేపల్లి యాదయ్య, బుజ్జమ్మ సమక్షంలో వెంకటేష్ అవార్డు అందుకోవడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. సామాజిక చైతన్యం, దళితుల హక్కుల సాధన, బహుజనుల అభ్యున్నతి, సేవా కార్యక్రమాల్లో ఆయన చేస్తున్న కృషికి గుర్తింపుగా ఈ అవార్డు లభించింది. ఈ సందర్భంగా పల్లివాడ గ్రామస్థులు, కుటుంబ సభ్యులు, దళిత సంఘాల నాయకులు, పలువురు ప్రముఖులు వెంకటేష్‌కు అభినందనలు తెలిపారు.

ప్రభుత్వ భూమిని కాపాడి పేదలకు ఇండ్లు కట్టించండి

ఎమ్మెల్యే కొండా సురేఖకు వినతి పత్రం సమర్పించిన స్థానిక నేతలు



వరంగల్, అక్షిత బ్యూరో: మంగళవారం చేయూత పెన్షన్ లబ్ధిదారులకు ప్రొసీడింగ్ ఇచ్చే కార్యక్రమానికి విచ్చేసిన వరంగల్ తూర్పు ఎమ్మెల్యే కొండా సురేఖ కు వినతి పత్రాలు సమర్పించిన స్థానిక కాంగ్రెస్ నేతలు13వ డివిజన్ దేశాయిపేట్ సి.కె.యం. కాలేజీ గ్రౌండ్ పక్కన ఉన్న సుమారు రెండు ఎకరాల ప్రభుత్వ భూమి సర్వే నెంబర్ 308 ను కొందరు కబ్జా చేసి బోర్డు పాతిన విషయం గురించి.భూమిని ప్రభుత్వం స్వాదినం చేసుకోని దేశాయిపేట్ ఎస్సి మాదిగ కులస్తులకు ఇండ్లు లేని నిరుపేదలకు డబల్ బెడ్ రూమ్ ఇండ్లు కట్టించి ఇవ్వాలన్నారు.

అలాగే దేశాయిపేట్ ఎస్.సి. మాదిగ కులస్తుల సమాధుల తోట (గ్రేవ్ యార్డ్)లో మంచినీటి సౌకర్యాలు లేక ఇబ్బంది పడుతున్నదున ఒక బోర్ ,వాటర్ ట్యాంక్, ట్యాప్స్ రాత్రివేల చీకటి ఉంటున్న కారణంగా రెండు పెద్ద హై మాస్ట్ లైట్స్ మంజూరు చేయాలని వెంటనే పనులు చేయించి ప్రజలకు సౌకర్యాలు కల్పించాలని డివిజన్ సీనియర్ నాయకుడు అనిల్ కుమార్ ఎమ్మెల్యేను కోరారు.

మహిళలు అప్రమత్తంగా ఉండాలి..

ఒంటరిగా వెళ్లేటప్పుడు బంగారు ఆభరణాలు ధరించొద్దు



అడవిదేవులపల్లి,అక్షిత ప్రతినిధి: మిర్యాలగూడతో పాటు పరిసర మండలాల్లో మహిళలను లక్ష్యంగా చేసుకుని గుర్తుతెలియని వ్యక్తులు చైన్ స్నాచింగ్‌కు పాల్పడుతున్న నేపథ్యంలో మహిళలు అప్రమత్తంగా ఉండాలని అడవిదేవులపల్లి ఎస్సై వి శేఖర్ సూచించారు.ఇంటి వద్ద ఒంటరిగా ఉన్న మహిళలు, వ్యవసాయ పనులకు వెళ్లేవారు,పశువులు,గొర్రెల కాపరులుగా వెళ్లే మహిళలను లక్ష్యంగా చేసుకుని వారి మెడలోని బంగారు ఆభరణాలను దుండగులు తెంపుకుని పారిపోతున్నట్లు తెలిపారు.గత వారం రోజుల వ్యవధిలో కొండ్రపోలు,అన్నారం గ్రామాల్లో ఇటువంటి చైన్ స్నాచింగ్ ఘటనలు చోటుచేసుకున్నాయని పేర్కొన్నారు.ఈ నేపథ్యంలో మహిళలు ఒంటరిగా బయటకు వెళ్లే సమయంలో బంగారు ఆభరణాలు ధరించకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.అనుమానాస్పద వ్యక్తులు గ్రామాల్లో సంచరిస్తూ కనిపిస్తే వెంటనే చుట్టుపక్కల వారిని అప్రమత్తం చేయడంతో పాటు పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.మహిళల భద్రత దృష్ట్యా ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని,అనుమానాస్పద వ్యక్తుల కదలికలపై నిఘా ఉంచాలని ఎస్సై వి శేఖర్ విజ్ఞప్తి చేశారు.

పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన వరంగల్ సీపీ ఎన్.శ్వేత



వరంగల్, అక్షిత బ్యూరో: వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్.శ్వేత, మంగళవారం నాడు మామునూరు పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్‌లో నిర్వహిస్తున్న వివిధ రికార్డులను, పెండింగ్ కేసుల వివరాలను, కేసుల దర్యాప్తు పురోగతిని క్షుణ్ణంగా పరిశీలించారు. స్టేషన్ పరిసరాలు, రికార్డుల నిర్వహణ, సిబ్బంది విధుల నిర్వహణను సమీక్షించి పలు సూచనలు చేశారు.

ప్రజలకు మెరుగైన పోలీస్ సేవలు అందించాలని, ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలని, పెండింగ్ కేసుల దర్యాప్తును వేగవంతం చేసి నాణ్యమైన దర్యాప్తుతో కేసులను పరిష్కరించాలని సిబ్బందికి సూచించారు. విధుల పట్ల అప్రమత్తంగా ఉంటూ క్రమశిక్షణ, బాధ్యతతో పనిచేయాలని ఆదేశించారు.

డ్రగ్స్ అక్రమ రవాణా, వినియోగంపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని, డ్రగ్స్ నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని, అనుమానితులపై నిరంతరం నిఘా ఉంచుతూ డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణానికి కృషి చేయాలని పోలీస్ సిబ్బందికి సీపీ సూచించారు

ఈ తనిఖీలో ఈస్ట్ జోన్ డీసీపీ అంకిత్ కుమార్, పర్వతగిరి సీఐ ఆర్.సంతోష్ కుమార్, మామునూరు ఇన్‌స్పెక్టర్ ఈ.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ చేయూత పింఛన్లు అందించడమే ప్రభుత్వ లక్ష్యం

ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి



జడ్చర్ల, అక్షిత న్యూస్: గత ఏడెనిమిదేళ్లుగా కొత్త పింఛన్ల కోసం ఎదురుచూస్తున్న అర్హులకు ప్రజా ప్రభుత్వం చేయూత పింఛన్లు మంజూరు చేసి ఆర్థిక భరోసా కల్పిస్తోందని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి తెలిపారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ప్రజలకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం ఒక్కొక్కటిగా అమలు చేస్తోందని పేర్కొన్నారు. మంగళవారం నవాబ్‌పేట మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాల ఆవరణలో జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తాతో కలిసి నిర్వహించిన కార్యక్రమంలో నవాబ్‌పేట మండలానికి కొత్తగా మంజూరైన 861 చేయూత పింఛన్ల మంజూరు పత్రాలను లబ్ధిదారులకు ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, అర్హత ఉన్నప్పటికీ పింఛన్లు మంజూరు కాని వారి దరఖాస్తులను మరోసారి పరిశీలించి, అర్హులైన ప్రతి ఒక్కరికీ న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

విద్యారంగ అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత జడ్చర్ల నియోజకవర్గంలో విద్యారంగ అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు. నవాబ్‌పేట పాఠశాలలో రూ.38 లక్షలతో ప్రహరీ గోడ నిర్మాణం పూర్తి చేశామని, బాలికల కోసం



భోజనశాల నిర్మాణానికి కూడా నిధులు మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. నవాబ్‌పేటకు తెలంగాణ పబ్లిక్ స్కూల్ మంజూరు చేయించామని, ప్రస్తుతం టెండర్ల ప్రక్రియ కొనసాగుతోందని, త్వరలోనే నిర్మాణ పనులు ప్రారంభమవుతాయని వెల్లడించారు. నియోజకవర్గంలో విద్యాసంస్థల విస్తరణకు కృషి చేస్తున్నామని, బాసర తరహాలో మరో ట్రిపుల్ ఐటీ ఏర్పాటు, పెద్దయపల్లి వద్ద యంగ్ ఇండియా స్కూల్, బాలానగర్‌లో నవోదయ పాఠశాల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. వీటి ద్వారా గ్రామీణ ప్రాంత విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుబాటులోకి వస్తుందని పేర్కొన్నారు. పింఛన్లు పొందుతున్న ఒంటరి మహిళలు, భర్తలను కోల్పోయిన మహిళలు కుటుంబ పోషణ, పిల్లల చదువుల విషయంలో ఎదుర్కొంటున్న ఇబ్బందులను ప్రభుత్వం గుర్తించి ఆర్థిక భరోసా కల్పిస్తోందన్నారు. అటువంటి కుటుంబాల పిల్లల భవిష్యత్తుకు తాను, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఎల్లప్పుడూ అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.

ఫతేపూర్ మైసమ్మ ఆలయ అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళిక

నియోజకవర్గంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన ఫతేపూర్ మైసమ్మ ఆలయ అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళిక రూపొందిస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఆలయ అభివృద్ధి కోసం ఐదు ఎకరాల భూమి కేటాయించే అంశంపై అటవీ శాఖ అధికారులతో సంప్రదింపులు జరుపుతున్నామని చెప్పారు. ఈ ప్రతిపాదనలను త్వరితగతిన పూర్తి చేసేందుకు కృషి చేస్తానన్నారు.

ప్రభుత్వ పింఛన్లతో అర్హులకు ఆర్థిక భరోసా: కలెక్టర్

జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా మాట్లాడుతూ, వృద్ధులు, దివ్యాంగులు, వితంతువులు, ఒంటరి మహిళలు తదితర అర్హులైన వర్గాలకు ప్రభుత్వం చేయూత పింఛన్లు మంజూరు చేయడం సంతోషకరమన్నారు. ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకుని లబ్ధిదారులు మెరుగైన జీవనం సాగించాలని సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు అందేలా అధికారులు కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌డీఓ నరసింహులు, షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ అధికారి సునీత, మండల స్థాయి అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, సర్పంచులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

సిద్ధిపేట సభను విజయవంతం చేయాలి

నర్సాపూర్ నియోజకవర్గం నుంచి 5 వేల మందిని తరలించేందుకు ఏర్పాట్లు

ఇందిరమ్మ కుటుంబ బీమా, ఇందిరమ్మ చీరల పంపిణీకి సీఎం శ్రీకారం



నర్సాపూర్, అక్షితన్యూస్: మాజీ ప్రధాని ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా ఈ నెల 19న సిద్ధిపేటలో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి పాల్గొననున్న భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్, నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి ఆవుల రాజిరెడ్డి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తెలంగాణలో ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పాలన సాగిస్తున్న కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం సిద్ధిపేట సభ వేదికగా మరో కీలక సంక్షేమ పథకానికి శ్రీకారం చుట్టనుందని తెలిపారు. కుటుంబంలో అనుకోని పరిస్థితుల్లో ఎవరైనా మరణిస్తే ఆ కుటుంబం ఆర్థిక ఇబ్బందులకు గురికాకుండా రూ.5 లక్షల ఆర్థిక భరోసా కల్పించే 'ఇందిరమ్మ కుటుంబ బీమా పథకాన్ని' ముఖ్యమంత్రి ప్రారంభించనున్నట్లు వెల్లడించారు. అదేవిధంగా మహిళలకు చిలకపచ్చ రంగు ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని కూడా ప్రారంభించనున్నారని పేర్కొన్నారు.

ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధికి పెద్దపీట వేస్తోందని అన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ముఖ్యమంత్రి సభలో ప్రజలకు వివరించనున్నారని తెలిపారు.

ఈ భారీ బహిరంగ సభకు నర్సాపూర్ నియోజకవర్గం నుంచి సుమారు 5 వేల మందిని తరలించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు వెల్లడించారు. ఈ నెల 19న సాయంత్రం 4 గంటలలోపు కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు సిద్ధిపేటకు చేరుకోవాలని సూచించారు. నియోజకవర్గంలోని కాంగ్రెస్ శ్రేణులు, ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి సభను విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.

ఈ కార్యక్రమంలో నర్సాపూర్ మున్సిపల్ చైర్మన్ లక్ష్మీరాజు యాదవ్, బ్లాక్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు, సర్పంచులు, జిల్లా కార్యవర్గ సభ్యులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

గోపాల్ పేట, ఏదుల మండలాల్లో నూతనంగా 786 మందికి చేయూత పెన్షన్లు మంజూరు

పెన్షన్ పత్రాలను లబ్ధిదారులకు పంపిణీ

వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

ప్రజా ప్రభుత్వంలో మహిళలకు పెద్దపీట వేస్తూ అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నాం

ఈ నెల 19 నుంచి ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం అమలు

ప్రతి కుటుంబానికి రూ.5 లక్షల బీమా రక్షణ



వనపర్తి అక్షిత ప్రతినిధి : గత ప్రభుత్వాల హయాంలో అమలు చేసిన ప్రజా సంక్షేమ పథకాలతో పాటు ప్రస్తుత ప్రభుత్వం మరిన్ని సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అన్నారు. మంగళవారం గోపాల్పేట మండల కేంద్రంలోని పద్మావతి ఫంక్షన్ హాల్ లో గోపాల్పేట, ఏదుల మండలాలకు చెందిన లబ్ధిదారులకు చేయూత నూతన పెన్షన్ల మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభితో కలిసి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతనంగా పెన్షన్లు మంజూరైన లబ్ధిదారులకు మంజూరు పత్రాలు, స్మార్ట్ రేషన్ కార్డులు, ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నూతనంగా చేయూత పెన్షన్లు మంజూరైన లబ్ధిదారులందరికీ శుభాకాంక్షలు తెలిపారు. గోపాలపేట మండల పరిధిలో 527 మందికి, ఏదుల మండల పరిధిలో 259 మందికి కలిపి మొత్తం 786 మందికి కొత్తగా పెన్షన్లు మంజూరు చేసినట్లు వెల్లడించారు. ప్రస్తుతం వనపర్తి నియోజకవర్గంలో సుమారు 38 వేల మంది పెన్షన్ లబ్ధిదారులకు ప్రతి నెలా రూ.11 కోట్ల మేర ప్రభుత్వం పెన్షన్లు అందిస్తోందని తెలిపారు. ఈ నెల 19వ తేదీన లబ్ధిదారుల ఖాతాల్లో పెన్షన్ నగదు జమ అవుతుందని పేర్కొన్నారు. ప్రజా ప్రభుత్వంలో మహిళలకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తున్నామని స్పష్టం చేశారు. గత ప్రభుత్వాల హయాంలో అమలు చేసిన ప్రజా సంక్షేమ పథకాలతో పాటు ప్రస్తుత ప్రభుత్వం మరిన్ని సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని ఎమ్మెల్యే వివరించారు. ఎన్టీఆర్ హయాంలో రెండు రూపాయలకే కిలో బియ్యం, జనతా వస్త్రాలు వంటి పథకాలు అమలయ్యాయని, దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి హయాంలో 108 అంబులెన్స్ సేవలు, రూ.200 పెన్షన్, ఇందిరమ్మ ఇళ్లు, ఉచిత విద్యుత్ వంటి పథకాలు ప్రజలకు అందాయని గుర్తు చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కల్యాణలక్ష్మి, రైతుబంధు, రైతుబీమా వంటి పథకాలు అమలయ్యాయని తెలిపారు. ప్రస్తుతం తమ ప్రభుత్వం గత ప్రభుత్వాలు అమలు చేసిన అనేక సంక్షేమ పథకాలను కొనసాగిస్తూనే అదనంగా మరో 10 పథకాలను అమలు చేస్తోందన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరు గ్యారంటీల ద్వారా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రూ.10 లక్షల ఆరోగ్యశ్రీ, గృహజ్యోతి, రైతుభరోసా, రైతుబీమా, ఇందిరమ్మ ఇళ్లు, కొత్త రేషన్ కార్డులు, సన్నబియ్యం పంపిణీ వంటి పథకాలను ప్రజలకు అందిస్తున్నామని తెలిపారు. రూ.21,500 కోట్ల వ్యయంతో రైతులకు రూ.2 లక్షల వరకు రుణమాఫీ చేశామని, రాష్ట్రవ్యాప్తంగా కొత్త రేషన్ కార్డులు మంజూరు చేశామని పేర్కొన్నారు. రైతుబంధు కంటే అదనంగా ఎకరాకు రూ.2 వేల చొప్పున రైతుభరోసా అందిస్తున్నామని వివరించారు. వనపర్తి నియోజకవర్గంలో ఇప్పటివరకు 5,500 ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేశామని, గుడిసెలు లేని వనపర్తి నిర్మాణమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. మహిళలకు స్వయం ఉపాధి కల్పించేందుకు రుణాలు, సోలార్ ప్లాంట్లు, క్యాంటీన్ల ఏర్పాటు వంటి కార్యక్రమాలను ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. ధరణి స్థానంలో భూభారతి చట్టాన్ని తీసుకొచ్చి భూ సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టామని చెప్పారు. గత పదేళ్లలో గత పాలకుల నిర్లక్ష్యం వళ్ళ రాష్ట్రంపై సుమారు రూ.8 లక్షల కోట్ల అప్పుల భారం ఉన్నప్పటికీ, అప్పులు, వడ్డీలు చెల్లిస్తూ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నామని తెలిపారు. ఆర్టీసీకి మహిళ ఉచిత ప్రయాణం కోసం ఇప్పటివరకు సుమారు రూ.15 వేల కోట్లు, విద్యుత్ శాఖకు గృహ జ్యోతి కోసం రూ.3,500 కోట్ల మేర ప్రభుత్వం చెల్లించిందని వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా ఐదు లక్షల మందికి కొత్తగా పెన్షన్లు అందిస్తున్నామని, మిగిలిన పెండింగ్ సంక్షేమ పథకాలను కూడా త్వరలోనే అమలు చేస్తామని తెలిపారు. ఈ నెల 19 నుంచి ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని ప్రారంభించనున్నామని, కుటుంబ పెద్ద మరణించినప్పుడు ఆ కుటుంబానికి రూ.5 లక్షల ఆర్థిక భరోసా కల్పించనున్నట్లు వెల్లడించారు. ఈ పథకం ద్వారా ప్రతి కుటుంబానికి భద్రత కల్పించడమే ప్రభుత్వ ఉద్దేశమన్నారు. అదేవిధంగా ఈ నెల 19 నుంచి ప్రారంభం కానున్న ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం ద్వారా అర్హులైన కుటుంబాలకు రూ.5 లక్షల ఆర్థిక భరోసా లభిస్తుందని తెలిపారు. ఈ పథకానికి సంబంధించి గ్రామపంచాయతీ కార్యాలయాల్లో ఏర్పాటు చేసే ప్రత్యేక శిబిరాలకు వెళ్లి అవసరమైన వివరాలతో బీమా దరఖాస్తు ఫారాలను పూర్తి చేసి సమర్పించాలని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో డిఎస్ఓ సుధీర్ రెడ్డి, ఇండస్ట్రీస్ శాఖ మేనేజర్ జ్యోతి, పీఏసీఎస్ చైర్మన్ రఘు, సర్పంచ్ కర్రోళ్ల స్వప్న, మార్కెట్ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్, ప్రజాప్రతినిధులు, అధికారులు, నూతన పెన్షన్ లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ బలోపేతమే లక్ష్యం..

షాద్ నగర్ మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ బసవేశ్వర్

షాద్ నగర్ పట్టణ కాంగ్రెస్ ముఖ్య నాయకుల సమావేశం

ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పట్టణ అధ్యక్షుడు నల్లమోని శ్రీధర్ ముదిరాజ్ ఆధ్వర్యంలో భేటీ



షాద్ నగర్, అక్షిత ప్రతినిధి: షాద్‌నగర్ పట్టణంలో కాంగ్రెస్ పార్టీని సంస్థాగతంగా మరింత బలోపేతం చేయడంతో పాటు, రాబోయే రోజుల్లో చేపట్టాల్సిన కార్యక్రమాలపై పట్టణ కాంగ్రెస్ ముఖ్య నాయకులు చర్చించారు. పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నల్లమోని శ్రీధర్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఈ సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ బసవేశ్వర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగుతోందని, పట్టణంలోని ప్రతి వార్డులో పార్టీని బలోపేతం చేసేందుకు నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రజా సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. వైస్ చైర్మన్ అందే మోహన్ ముదిరాజ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందేలా చొరవ చూపాలని అన్నారు. గిరిజన ఆదివాసీ రాష్ట్ర కోఆర్డినేటర్ రఘు నాయక్ మాట్లాడుతూ పార్టీ కోసం కష్టపడే ప్రతి కార్యకర్తకు తగిన గుర్తింపు, ప్రాధాన్యత కల్పిస్తూ అందరినీ కలుపుకొని ముందుకు సాగాలని పేర్కొన్నారు.

ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ నాయకత్వంలో పట్టణంలో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించాలని, ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని నాయకులు సూచించారు. నాయకుల మధ్య ఐక్యత, కార్యకర్తల మధ్య సమన్వయం పెంపొందించుకుంటూ పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సమావేశంలో చర్చించారు. ఈ సమావేశంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ అలీ ఖాన్, మాజీ మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ విశ్వం, కౌన్సిలర్లు సి. పెంటయ్య, మురళీమోహన్, రాజు నాయక్, కొప్పునూరి ప్రవీణ్, ముబారక్ అలీ ఖాన్, సాదిక్, జుమద్ ఖాన్, సోలీపూర్ అనిల్, మున్సిపల్ కోఆప్షన్ సభ్యుడు సయ్యద్ ఖదీర్, ఇబ్రహీం, జయప్రకాష్, శ్రీశైలం గౌడ్, చందులాల్, కత్తి చంద్రశేఖరప్ప, తంగడపల్లి శంకర్, మాధవులు యాదవ్, గుడిపల్లి బీరప్ప, జగదీష్, నాగమణి, మహబూబా బేగం, యాదగిరి యాదవ్, బాల గంగాధర్ తిలక్, అర్జున్, లక్ష్మణ్, షఫీద్దీన్, బొట్టు రాజు, రవితేజ, మంగ మధు, మంగ అశోక్, మనీష్, గంగమోని సత్తయ్య, సాయి కుమార్, మహబూబ్, ప్రదీప్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు..

ధాన్యం కొనుగోలును తక్షణమే ప్రారంభించాలి

బిఆర్ఎస్ పార్టీ మున్సిపాలిటీ కన్వీనర్ బొమ్మిరెడ్డి వెంకటరెడ్డి



చౌటుప్పల్ /అక్షితన్యూస్: ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ధాన్యం కొనుగోలును వెంటనే ప్రారంభించాలని టిఆర్ఎస్ పార్టీ చౌటుప్పల మున్సిపాలిటీ కన్వీనర్ బొమ్మిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. మంగళవారం పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ.. రైతులు పండించిన పంటను పిఎసిఎస్, వ్యవసాయ మార్కెట్ యార్డులలో కొనే పరిస్థితులు కనిపించడం లేదన్నారు. రైతులు ఆరు నెలలు కష్టపడి పండించిన పంటను రైతులు కల్లాలలో పోసి నెల రోజుల పైననే అవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి కూడా దాదాపు 20 రోజులు అవుతుందని ఇంతవరకు ఎక్కడ కూడా కాంటాలు వేసి కొనుగోలు చేసినట్లు కనబడటం లేదన్నారు. భూగర్భ జలాలు లేక, కరెంటు సరిగ్గా లేక రైతులు అనేక కష్టాలకోర్చి పండించిన పంటలు ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తీసుకువస్తే అక్కడ కొని నాధుడే లేడన్నారు. రైతులు విదిలేక దాలర్లను ఆశ్రయించి పండిన పంటకు గిట్టుబాటు ధర లేక మిల్లర్లను బ్రతిమలాడి అమ్ముకునే పరిస్థితి ఏర్పడిందన్నారు. త్వరలో మరో తుఫాను ఉందని వాతావరణ శాఖ హెచ్చరించినందువల్ల వెంటనే ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. త్వరలోనే రైతులు ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్తారని అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించక పోతే రైతులందరికీ కలుపుకొని తదుపరి కార్యాచరణ ప్రకటిస్తామని హెచ్చరించారు.

విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు పెంపొందించాలి

100 మంది విద్యార్థులకు మూడు రోజుల పాటు శిక్షణ



అక్షిత ప్రతినిధి భూపాలపల్లి: విద్యార్థుల్లో చిన్నతనం నుంచే క్రమశిక్షణ, సేవాభావం, నాయకత్వ లక్షణాలు, ఆత్మవిశ్వాసం పెంపొందించేందుకు స్కౌట్స్ అండ్ గైడ్స్ కార్యక్రమాలు దోహదపడతాయని సింగరేణి భూపాలపల్లి ఏరియా జీఎం ఏనుగు రాజేశ్వర్‌రెడ్డి అన్నారు..

భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ -- సింగరేణి కాలరీస్ జిల్లా అసోసియేషన్ ఆధ్వర్యంలో భూపాలపల్లిలోని సుభాష్ కాలనీ స్కౌట్ డెన్‌లో మంగళవారం మూడు రోజుల పయోనీరింగ్ అండ్ క్యాంప్ క్రాఫ్ట్ శిక్షణ శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా స్కౌట్ జెండాను ఆవిష్కరించి శిబిరాన్ని ప్రారంభించారు..అనంతరం జీఎం మాట్లాడుతూ..స్కౌటింగ్ అనేది కేవలం శిక్షణ కార్యక్రమం మాత్రమే కాదని, జీవితంలో ఎదురయ్యే సవాళ్లను ధైర్యంగా ఎదుర్కొనేలా విద్యార్థులను తీర్చిదిద్దే వేదిక అని పేర్కొన్నారు. పుస్తక జ్ఞానంతో పాటు ప్రాయోగిక నైపుణ్యాలను అలవర్చుకోవాలని సూచించారు. స్కౌట్స్ అండ్ గైడ్స్‌లో ప్రతిభ కనబరిచి, సేవాభావం, క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలతో ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు..

ఈ శిక్షణ శిబిరం నవంబర్ 17 నుంచి 19వ తేదీ వరకు మూడు రోజుల పాటు కొనసాగనుంది. సుమారు 100 మంది స్కౌట్స్ అండ్ గైడ్స్ పాల్గొని పయోనీరింగ్ నైపుణ్యాలు, క్యాంప్ క్రాఫ్ట్, తాళ్లతో వివిధ నిర్మాణాల ఏర్పాటు, టెంట్ నిర్మాణం, ప్రథమ చికిత్స తదితర అంశాల్లో శిక్షణ పొందనున్నారు.ఈ కార్యక్రమంలో పర్సనల్ మేనేజర్ ఎస్. శ్యాంసుందర్, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ సాయికృష్ణ, ఏఎస్ఓసీలు సాయి నిరంజన్, సుధాకర్, కోర్సు లీడర్లు శక్తికుమార్, శ్రీనివాసరావు, స్వామి, రాజమౌళి, రమేశ్, సరిత, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు..

సగం సీజన్ ముగిసినా ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించరా ?

బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి



కరీంనగర్ అక్షిత బ్యూరో: జిల్లాలో సగం పైగా వరి కోతలు పూర్తయినప్పటికీ, ఇప్పటికీ ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించక పోవడంపై బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. కొనుగోలు కేంద్రాలకు నేటికీ రైస్ మిల్లులను కేటాయించకపోవడం, ఒక్క క్వింటాల్ ధాన్యం కూడా కొనుగోలు చేయకపోవడం చూస్తుంటే అధికారులు ప్రైవేట్ వ్యాపారులతో కుమ్మక్కయ్యారనే అనుమానం కలుగుతోందని ఆయన ధ్వజమెత్తారు. రైతుల వద్ద నుంచి ధాన్యం కొనుగోలు చేసి గోదాములకు తరలించాల్సిన అధికారులు, మిల్లుల కేటాయింపులో ఎందుకు జాప్యం చేస్తున్నారని ఆయన ప్రశ్నించారు. దీని వెనుక ఉన్న ఆంతర్యం ఏమిటో చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో ఖరీదు లేకపోవడంతో రైతుల నిస్సహాయతను మధ్య దళారులు ఆసరాగా చేసుకుంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కనీస మద్దతు ధర (ఏం ఎస్ పి) కంటే క్వింటాలుకు రెండు నుంచి మూడు వందల రూపాయల తక్కువ ధరకు ధాన్యాన్ని కొనుగోలు చేస్తూ రైతులను నిలువునా దోచుకుంటున్నారని ఆరోపించారు.తక్షణం జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకుని విధి నిర్వహణలో తీవ్ర నిర్లక్ష్యం వహిస్తున్న సంబంధించిన శాఖ ఉన్నతాధికారులను తక్షణమే సస్పెండ్ చేయాలని, వెంటనే కొనుగోలు కేంద్రాలను పూర్తిస్థాయిలో ప్రారంభించి రైతుల వద్ద ఉన్న ధాన్యాన్ని కొనుగోలు చేయాలని సింగిరెడ్డి కృష్ణారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ఆర్ఎస్పీ జన్మదినం సందర్భంగా ఆర్ఎఫ్ఎల్ - 1 క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం...



కల్వకుర్తి అక్షిత ప్రతినిధి: డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ (రిటైర్డ్ ఐపీఎస్) బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జన్మదినం సందర్భంగా..కల్వకుర్తి మున్సిపల్ పట్టణంలో ఆర్.ఎస్.పి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్,రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఉప్పల వెంకటేష్ సహకారంతో నిర్వహిస్తున్న ఆర్.ఎఫ్.ఎల్ -1 క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న దీ=నా పార్టీ నాయకులు..ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ మున్సిపల్ అధ్యక్షుడు బావండ్ల మధు,కార్మిక సంఘం అధ్యక్షులు సూర్యప్రకాష్ రావు,మున్సిపల్ మాజీ స్పెషల్ నాలెడ్జ్ పర్సన్ కుడుముల మనోహర్ రెడ్డి, ఆర్య వైశ్య సంఘం అధ్యక్షుడు దాచేపల్లి శ్రీనివాసులు,గంధము కిరణ్ ప్రసాద్,టిఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు దారమోని గణేష్,గండికోట రాజు,పాండు గౌడ్,మేకల శ్రీనివాసులు,గంప శ్రీనివాసులు,పూరి రమేష్,నిర్వాహకులు బిఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు వట్టేపు కిషోర్,నరేష్,దుబ్బ నాగేష్,అనిల్,ఆర్ఎస్వి ఫౌండేషన్ సబ్యులు అశ్విన్,కిరణ్,రాము తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు అండగా ప్రజా ప్రభుత్వం

భూపాలపల్లిలో 1,277 మందికి కొత్త పెన్షన్లు

జిల్లా వ్యాప్తంగా 6,536 మందికి మంజూరు..

ఏడాదికి రూ.3.75 కోట్ల ఆర్థిక భరోసా

అక్షిత ప్రతినిధి భూపాలపల్లి: అర్హులైన ప్రతి ఒక్కరికీ చేయూత పింఛన్లు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య అన్నారు.. మంగళవారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ భవన్‌లో నిర్వహించిన నూతన చేయూత పెన్షన్ల మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు, కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి ఆమె పాల్గొని లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందజేశారు.

ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ మహిళల సంక్షేమం, సాధికారతకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు, సన్నబియ్యం, గృహజ్యోతి, మహాలక్ష్మి తదితర పథకాల ద్వారా పేదలకు ఆర్థిక, సామాజిక భద్రత కల్పిస్తున్నట్లు తెలిపారు.గతంలో సుమారు 40 లక్షల మందికి పెన్షన్లు అందించగా, ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మరో 4.5 లక్షల కొత్త పెన్షన్లు మంజూరు చేసిందన్నారు. భూపాలపల్లి అభివృద్ధికి ఎమ్మెల్యేతో కలిసి కృషి చేస్తామని, వైద్య, రవాణా, మౌలిక సదుపాయాల కల్పనకు తన వంతు సహకారం అందిస్తానని తెలిపారు.



ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు కొత్త పెన్షన్ల మంజూరు ప్రక్రియ చేపట్టామన్నారు. అర్హులైన వితంతువులు, దివ్యాంగులు, ఒంటరి మహిళలు, గీత, చేనేత కార్మికులకు చేయూత అందించడమే ప్రభుత్వ ఉద్దేశమన్నారు. పెన్షన్ల మంజూరు కోసం ఎవరైనా లంచం అడిగితే తమ దృష్టికి తీసుకురావాలని, బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇంకా పెన్షన్లు మంజూరు కాని అర్హులు ఆందోళన చెందవద్దని, సంబంధిత ప్రజాప్రతినిధులు, అధికారులను సంప్రదించాలని సూచించారు. భూపాలపల్లి మున్సిపాలిటీ అభివృద్ధికి ఇప్పటికే రూ.73 కోట్ల నిధులు తీసుకువచ్చామని తెలిపారు.

కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ భూపాలపల్లి మున్సిపాలిటీ, మండల పరిధిలో మొత్తం 1,277 కుటుంబాలకు కొత్తగా పెన్షన్లు మంజూరయ్యాయని వెల్లడించారు. వీరిలో 771 మంది వితంతువులు, 279 మంది దివ్యాంగులు, 132 మంది ఒంటరి మహిళలు, 95 మంది గీత కార్మికులు ఉన్నారని వివరించారు. మున్సిపాలిటీ పరిధిలో 652 మందికి, భూపాలపల్లి మండలంలో 625 మందికి పెన్షన్లు మంజూరయ్యాయని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా మొత్తం 6,536 కొత్త పెన్షన్లు మంజూరైనట్లు వెల్లడించారు. సాధారణ లబ్ధిదారులకు నెలకు రూ.2,016, దివ్యాంగులకు రూ.4,016 చొప్పున అందుతాయని, భూపాలపల్లి మున్సిపాలిటీ, మండల పరిధిలోని లబ్ధిదారులకు నెలకు సుమారు రూ.31 లక్షలు, ఏడాదికి రూ.3.75 కోట్ల మేర ఆర్థిక సహాయం అందనుందని పేర్కొన్నారు.. ఇంకా అర్హత ఉండి పెన్షన్ పొందని వారు ఎంపీడీఓ కార్యాలయం, గ్రామపంచాయతీ కార్యాలయం,కలెక్టరేట్‌లో సంప్రదించాలని సూచించారు..ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, మున్సిపల్ చైర్మన్ కొమరయ్య, వైస్ చైర్మన్ శ్రీనివాస్, డీఆర్డీఓ బాలకృష్ణ, మున్సిపల్ కమిషనర్ ఉదయ్ కుమార్, కౌన్సిలర్లు, సర్పంచులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు..

చింతాబాబు మాదిగకు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ నేషనల్ అవార్డు.....

న్యూఢిల్లీలో జా బహుజన సాహిత్య అకాడమీ ఆధ్వర్యంలో పురస్కార ప్రదానం..



కోదాడ, అక్షిత ప్రతినిధి : కోదాడ ప్రాంతానికి చెందిన ప్రముఖ దళిత ఉద్యమకారుడు చింతాబాబు మాదిగ ప్రతిష్ఠాత్మక 'డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ నేషనల్ అవార్డు'ను అందుకున్నారు. సోమవారం న్యూఢిల్లీలోని కరోల్ బాగ్ కళామందిరంలో జాతీయ బహుజన సాహిత్య అకాడమీ ఆధ్వర్యంలో నేషనల్ అవార్డు గ్రహీతల సత్కార సభ ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన కరోల్ బాగ్ ఆమ్ ఆద్మీ పార్టీ ఎమ్మెల్యే, నేషనల్ లీగల్ అడ్వైజర్ సుధారాణి మరియు జాతీయ బహుజన సాహిత్య అకాడమీ జాతీయ అధ్యక్షులు నల్ల రాధాకృష్ణలు కలిసి చింతాబాబు మాదిగకు ఈ పురస్కారాన్ని ప్రదానం చేసి ఘనంగా సన్మానించారు.

ఈ సందర్భంగా చింతాబాబు మాదిగ మాట్లాడుతూ

1990 నుండి నేటి వరకు సుదీర్ఘంగా 35 సంవత్సరాలుగా ఎమ్మార్పీఎస్ ఉద్యమంలో కొనసాగుతూ జాతికి సేవ చేస్తున్నానని తెలిపారు. మార్గదర్శి యూత్ స్ఫూర్తి, స్వచ్ఛంద దళిత ఉద్యమ కార్యక్రమాలలో తాను చేసిన సామాజిక సేవలను గుర్తించి జాతీయ బహుజన సాహిత్య అకాడమీ ఈ అవార్డు అందించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. గతంలో తెలంగాణ రాష్ట్ర స్థాయిలో 'దళిత రత్న మాదిగ' బిరుదును అందుకున్నానని, నేడు జాతీయ స్థాయిలో అంబేద్కర్ అవార్డు రావడం గర్వకారణమని పేర్కొన్నారు. ఈ అవార్డు అందించిన అకాడమీ జాతీయ అధ్యక్షులు నల్ల రాధాకృష్ణకు, తనకు నిరంతరం సహకరిస్తున్న ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షులు మేడి పాపయ్య మాదిగ, రాష్ట్ర అధ్యక్షులు కేదాసి మోహన్ మాదిగలకు మరియు తన సొంత ప్రాంత ప్రజలకు ఎల్లప్పుడూ రుణపడి ఉంటానని ఆయన కృతజ్ఞతలు తెలిపారు.....

కడిపికొండలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ...

రైతులకు ఇబ్బందులు కలగకుండా ధాన్యం కొనుగోళ్లు చేపట్టాలని అధికారులకు సూచన





కాజీపేట్, అక్షిత ప్రతినిధి: వర్ధన్నపేట నియోజకవర్గం కడిపికొండలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని వర్ధన్నపేట ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన వరి ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల ద్వారానే మద్దతు ధరకు కొనుగోలు చేసేలా చర్యలు తీసుకుంటుందని తెలిపారు. రైతులు దళారుల చేతుల్లో మోసపోకుండా కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ధాన్యం కొనుగోలు ప్రక్రియలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల్లో అవసరమైన గన్నీ సంచులు, తూకం యంత్రాలు, ఇతర సదుపాయాలను అందుబాటులో ఉంచాలని సూచించారు. రైతుల సంక్షేమం, వ్యవసాయ రంగ అభివృద్ధికి ప్రజా ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తూ రైతులకు అండగా నిలుస్తుందని ఎమ్మెల్యే అన్నారు.

ఈ కార్యక్రమంలో కాజీపేట దర్గా పాక్స్ చైర్మన్ గంగుల శ్రీనివాస్ రెడ్డి, 44వ డివిజన్ అధ్యక్షులు జక్కుల సదానందం, 45వ డివిజన్ అధ్యక్షులు కర్ర హరీష్ రెడ్డి, 46వ డివిజన్ అధ్యక్షులు వస్కుల శ్రీనివాస్,రైతులు తదితరులు పాల్గొన్నారు.